# ఎవరిది తప్పు?

నేను స్కూల్ ఫైనల్ ప్యాస్ అవగానే ఇంటర్ మీడియెట్ చదవాలని నిశ్చయించుకున్నాను. వెంటనే ఒక సమస్య తలెత్తింది, ఎక్కడ వుండాలని? మాదసలే సామాన్యమైన కుటుంబము. వేరే కాపురము పెట్టి చదివే తాహతు లేదు. ఇంటి అద్దెలా ఆకాశానికి అంటుతున్నాయి. అందుకని మా మేనమామగారింట్లో వుండి చదవమని, మానాన్న బలవంతము పెట్టడం చేత, అక్కడే వుండాలని నిశ్చయించుకున్నాను.

నేనంటే మా మేనమామకు అసలే గిట్టదు. నాకసలు చదువుకూడ రాదని జ్యోతిష్యం చెప్పాడు. అయినా, యెక్కడా తప్పకుండా స్కూలు ఫైనల్ పూర్తిజేశాను. ఎక్కువగా చదివి మంచి ఉద్యోగం చేసి పోతానని, మావూరు కరణీకం చేసుకొని బతకమనేవాడు. 'ఏ ఉద్యోగం చేసినా, అంతకన్న యెక్కువ సంపాదించలేవు. ఊళ్ళో మంచిపేరు సంపాదించుకొని గౌరవముగా బ్రతకవచ్చు'నని నచ్చ చెప్పేవాడు. ఈ కాలములో కరణాలకు గౌరవము లేదని ఆయనకు తెలిసినా, నన్ను యింటిదగ్గఱనుండి కదలకుండా చేయాలని పట్టుదలతో అట్లా చెప్పేవాడు.

నేను నిజాయితీగా నడవాలని అనుకునే వాళ్లలో ఒకణ్ణి. ఎవరైనా యేదైనా ఒకతప్పు చేస్తే ముఖానే అడిగే స్వభావము నాది. అందులో మా అమ్మతరపువాళ్లు పితూరీలు చెప్పుతున్నా, మానాన్న తరపువాళ్లను విమర్శించుతున్నా, నేను సహించి వూరుకొనేవాడిని కాను. అనవలసిన నాలుగు ముఖాన అడిగి, యివతలకు వచ్చేవాడిని. అందుకని నేనంటేనె వాళ్లకు గొంతువరకు కోపం. నేను అక్కడ వుంటానని తెలియగానే వారి కుటుంబ సభ్యులంతా ఒక సమావేశము జరిపారు, నన్ను వారింట్లో వుంచుకోనవలెనా? అక్కర లేదా? అనే సమస్య మీద. అందులో కొందరు జేర్చుకుంటె అనేక చిక్కులు వస్తవి కాబట్టి వద్దని చెప్పారు. మరి మా నాన్నగారు వుంచుతానంటే కాదనేదెలాగ? అని సంకోచంగా సెలవిచ్చారు. కొంత చర్చ జరిగిన తర్వాత మా అమ్మమ్మ చిక్కులు వచ్చినా తప్పేదేముంది అని చెప్పగానే సభికులంతా నన్ను జేర్చుకోటానికి తీర్మానించారు.

నేను కాలేజీలో జేరిన దగ్గఱనుండి వారింట్లోనే వుంటున్నాను. కాలేజీలో జేరిన మొదట అంతా క్రొత్తవటము చేత, స్నేహితులింకా యేర్పడకపోవడంచేత సాయంత్రము కూడ యింటివద్దనే ఉండేవాడిని. వాళ్ళకు యిష్టము లేకపోయినా యెంతో ఆప్యాయముగా, ప్రేమపురస్సరముగా మాట్లాడేవారు. నేను మా ఊరిలో నుండగా పదిమందితో తిరిగే అలవాటు. ఎప్పుడూ ప్రక్కన యెవరో ఒకరు మాట్లాడుతుంటేగాని తోచదు.

నేను ఉన్న యింట్లోనే, మరొక భాగంలో యింకొక మేనమామ భార్య, కొడుకులకు చదువు చెప్పించుకుంటూ ఉన్నది. ఆమెకు భర్త గతించి ఆరుసంవత్సరాలయింది. ఆమెకు భారత భాగవతాదులు చదివి అర్థం చెప్పగల సమర్థతున్నది. ఆమె కూడ తరచు మాట్లాడుతుంది నాతో. కాని ఆమె అంటే మా మేనమామకు, అమ్మమ్మకు అందరికీ అరికాలిమంట నెత్తికొస్తుంది. ఆమెను చూస్తుంటేనే కొరకొరలాడుతుంటారు. కాని పైకిమాత్రం తేనెపూసిన కత్తిలాగ, తప్పనిసరైనప్పుడు మాట్లాడుతుంటారు. ఆమెతో మరెవరు మాట్లాడుతున్నా చిర, చిరలాడుతుంటారు. మాట్లాడేవారిని చూసిన కోపముగానే యుంటుంది. ఆమెతో ఎవరు మాట్లాడకూడదు. ఆమెను వెలివేయాలని వారి ఉద్దేశ్యము. ఆమె చేసిన ప్రతిపనిని తప్పుగా భావించి, యేకరువు పెట్టేవాళ్ళనుచూస్తే, వాళ్ళకు పరమ సంతోషము. కావలసింది ఆమె చేసిన పనులను విమర్శించి ప్రచారంచేసి. ఆమెను దోషిగా నిరూపించడమే. ఆమెను తిట్టుతూ వుంటే, మా మేనమామవాళ్ళ కమితోత్సాహము. ఆమె కృశించి నశించుతుంటే వీళ్ళకు అమితానందం. కాని నాకుమాత్రం




కేశవర్ధని అ. 14, షాంపూ అ. 14 అందరు డీలర్లవద్ద లభిస్తాయి.
లేక సౌత్ ఇండియా కెమికల్స్, క్రాస్‌కట్ రోడ్, కోయంబుత్తూరుకు వ్రాయండి.

ఆమెను చూస్తుంటే జాలివేసేది. ఆమెకు భర్తలేకపోగా, సుఖంగా తిని బ్రతకటానికి ఆస్తిపాస్తులా శూన్యం. చివరకు వుండటానికి యిల్లులేదు. భర్త సంపాదించి వదలిపోయిన డబ్బుతో కాలం గడుపుతున్నది. "డబ్బు అయిపోయిన తర్వాత గతేమిటా"ని యెప్పుడు యేడుస్తుంటుంది పాపం చాటుగా. ఆమెకు మానసిక దౌర్బల్యంవల్ల "హిస్టీరియా" వస్తుంటుంది. 'వంటచేసుకొనో, పంతులమ్మగనో' బ్రతకమని మా మేనమామ మాటలు అన్న తలపుకొచ్చినప్పుడల్లా, మరింత కుమిలి కృశించేది. చేసేదిలేక ఆమె వున్నంతలో పిల్లలకు పెట్టి, తను పస్తున్న రోజులుకూడ లేకపోలేదు. బొత్తుగా నిద్రపోయేదికాదు. ఎప్పుడూ యేదో ఒక విషయాన్ని గూర్చి ఆలోచించుతూనే వుండేది. అటువంటి పరిస్థితులు చూస్తుంటే నాగుండె నీరయేది. కాని మా మేనమామకు, అమ్మమ్మలకు మాత్రం గుండె కరిగేదికాదు. కాగా ఎక్కువ సంతోషపడేవారు. అప్పుడనుకున్నాను, పేదవారు దారికానక యేడుస్తుంటే, ఉన్నవారు కనికరించక సంతోషించుతారని. కలవారి గుండెలు చిట్టెపురాళ్ళని అనుకునేవాడిని. ఆమెతో మాట్లాడి ఓదార్చుదామని అనుకున్నాను. ఆమెతో తరచుమాట్లాడేవాడిని. ఈ విశాల ప్రపంచములో నేనొక్కడనే కనికరించి, ఓదార్చుతున్నానని, కాబోలు ఆమె చనువుగామాట్లాడేది. నాతో మాట్లాడుతుంటే, ఆమె కొంతవరకు బాధలను మరచిపోయేది. కాని మా మేనమామవాళ్లకు అగ్నిలో ఆజ్యం పోసినట్లయ్యేది. అందుకని ఆమె మీద, నామీదకూడ పగసాధించి వాళ్ళకు దాసులుగా చేసుకోవాలని చూస్తున్నారు.

ఒక నాడు మానాన్న వచ్చాడు నన్ను చూడటానికి, యేదోపనిమీద ఆవూరువచ్చి. మా మేమామతో మాట్లాడాడు చాలాసేపు. నేనప్పుడు ప్రక్కగదిలో ఉన్నాను. ప్రసంగవశాన ఎట్లా చదువుతున్నానని అడిగాడు.

"వాడు చదువుతున్నాడు బ్రా," అయినా మామాట వింటాడా వాడు? ప్రొద్దస్తమానము వాళ్ళ అత్తయ్యతో మాట్లాడుతుంటాడు. ఏదో హోటల్లోలాగ భోజనంచేయుటము, వాళ్లింటికి వెళ్ళటము. అది వాడి దినచర్య"అని చెప్పాడు. ఇంతలో మా అమ్మమ్మ అందుకుంది.

"వాడుమాత్రం వేళకు భోజనానికి జేరుకుంటాడు. ఈ లోపల వాళ్ళింట్లోనుండి

## శుభశ్రీ

కిక కికలు పకపకలు వినవస్తుంటవి. ఒక్కొక్కసారి యింట్లోనేవుండి తలుపు వేసుకుంటారు. అది నా కళ్ళారామాస్తుంటాను"

ఈవిధంగా నూరిపోసేటప్పటికి మా నాన్నకు పట్టరానంతకోపం వచ్చింది. బిగ్గరగా నన్ను పిలిచారు. నేను వెళ్ళాను. అంతా నిశ్శబ్దము. అంతా యేదో తప్పు చేసిన ముద్దాయిలలాగ నిలబడ్డారు.

నిశ్శబ్దమును భేదించుతూ మా నాన్న "నీవు యికనుండి వాళ్ళయింటికి పోవ"ద్దన్నాడు.

"ఎవరింటి" కన్నాను నిర్భయంగా

"మీ అత్తయ్యగారింటి" కన్నాడు.

"ఏం" అన్నాను.


"పోవద్దు. మీ మేనమామలు చెప్పినట్లు విన" మన్నాడు.

"వీళ్ళు చెప్పితే యెంతవినాలో ఆమె చెప్పినే అంతే వినాలిగా" అన్నాను.

దాంతో మా నాన్న కొంతసేపు తన కోపమునంతా అగ్నివర్షములా కురిపించాడు నా మీద.

నెలకు సరిగా డబ్బుపంపేవాడుకాదు మానాన్న. నాకు కావలసిన పాఠ్యగ్రంథములను కొనేవాడు కాదు. డబ్బు యిచ్చేవాడు కాదు. కాలేజీలో స్నేహితులు హోటలుకు తీసుకువెళ్లితే యెప్పుడూ వాళ్లు చెల్లించవలసిందే. నావద్ద చెల్లించటానికి డబ్బు వుండేదికాదు. అందుచేత కాలేజీకి సరిగా వేళకు వెళ్ళేవాడిని. వదలిపెట్టగనే అందరికన్న ముందుగాని వెనుకగాని వచ్చేవాడిని. మంచిగుడ్డలు తొడిగి కాలేజి విద్యార్థినని అనుపించుకోవాలని ప్రయత్నించేవాడను. కాని మానాన్న నాకు రెండుజతలు మాత్రమే కుట్టించాడు. అందులో ఒక జత యిస్త్రీకి వేస్తే, ఒక జత వారం పది రోజులు తొడిగేవాడిని. కాఫీ త్రాగుదామని డబ్బులివ్వమంటే, మూడుపూటలు అన్నం తినమనేవాడు. రెండుపూటలు తింటుంటేనే మా మా మేనమామలు నా మీద పగ సాధించాలని పట్టుబట్టారు. ఈ కరువురోజులలో, అందులో బస్తీలో మూడవపూట పెట్టమంటే వెళ్ళగొట్టుతారేమోనని భయపడేవాడిని. అట్లానే పొట్ట మాడ్చుకుంటూ రెండు

(55-వ పేజీ చూడండి)




హిందీ విద్యాబోధిని

తెలుగక్షరములు తెలిసిన ప్రతివారు ఈ గ్రంథసహాయంవల్ల ఒక నెలలోనె హిందీ భాషను నేర్చుకొనవచ్చును. ఉచ్చారణ, అర్థ వివరణములు తెలుగక్షరములతో యీయబడినవి. హిందీ నేర్చుకొనువారికి ఇది చాల సహాయకారి. వెల 1-4-0 తపాలాఖర్చు వేరు.

ఈశ్వరి కో,

పోష్టుబాక్సు, 139, మదరాసు-1

ఒక గంటలో యౌవ్వనము

కామస్తంభన

ధాతుపుష్టి, సంసారసుఖము నిచ్చుటలో సాటిలేనిది. విరాళచెందిన వృద్ధులయందు శక్తి. ఉత్సాహము నిచ్చును రు. 2-8-0

మదన మంజరి ఫార్మసీ

184, చైనా బజారురోడ్డు, మద్రాసు.

S. T. పళానో & సన్సు, పురసవాక్కం & కీల్పాకం. బెజవాడ - శ్రీనివాస మెడికల్ స్టోర్సు పొష్టురోడ్డు, రాజమండ్రి-ఈశ్వరదాస్ & కో. మెయిన్ రోడ్డు. నెల్లూరు-ఆర్యన్ ఫార్మసీ.

(25-వ పేజీ తరువాయి)

పూటలు తిని, చేతిలో దమ్మిడీలేక కాలంగడిపేవాడిని. ఒకప్రక్క ఆకలితో, మరియొక ప్రక్క మా మేనమామలు నామీదచేసే నేరారోపణల ప్రచారముల జటిల సమస్యలతో పుస్తకము తెరిస్తే చదువు సాగేదికాదు. ఇంకొక ప్రక్క ఆ యింటిలోని పిల్లల గోల నా చదువును అర్థంకాకుండా చేసేది. ఈ సమస్యలతో నా మనస్సు చెదరి, మహా చికాకుగా వుండేది బుర్ర.

విషయమంతా మా అత్తయ్యకు తెలిసింది. తనవల్లగదా యీ రాద్ధాంతమంతా జరిగిందని తనలోతాను తర్కించి, కృశించింది. తర్వాత నాతో నిక్కచ్చిగా చెప్పింది "మాయింటి కికమీద రావద్దని."

నేను ఆమెమాట లక్ష్యంచెయ్యక ఖాళీ ఉన్నప్పుడల్లా వెళ్లి మాట్లాడుతుండేవాడిని.

మా మేనమామ కోపం పట్టలేక, నాతో చెప్ప ధైర్యంలేక, యిరుగుపొరుగు వాళ్లతో, కనుపించినవాడికల్లా చెప్పటం మొదలుపెట్టాడు. నాకు తెలిసినవాళ్లు, కనుపించినపుడల్లా నన్నడుగుతుండేవారు. నాకు మరింత కోపము హెచ్చింది. బుర్ర అచ్చగా యీ సమస్యల మీదే పనిచేసేది. ఎవరితో ఏవిధముగా కల్పించి చెప్పతున్నాడో కనిపెట్టాలని నిశ్చయించుకొన్నాను. నా బుర్రలో యీ సమస్యలే తిరుగుతుండేవి. మా మేనమామ ఎవరితో మాట్లాడినా జాగ్రత్తగా వినేవాడిని. కాని అడిగేవాడిని కాను. సమయం వచ్చినప్పుడు అన్నీ అడుగుదామనుకున్నాను. వాళ్ళతో మాట్లాడవలెనంటేనే అసహ్యమేసేది. నేను యింట్లో లేనప్పుడు నన్నుగూర్చి బాగా వల్లించుకొనేవారు. మా అత్తయ్యను నూటికి పోటిమాటలని యేడ్పించేవారు. ఆమెతో యేదోవిధంగా పోట్లాడేవారు. నేను యింటికి వచ్చేటప్పటికి వానకురిసి వెలసినట్లయ్యేది. ఈవిధంగా గడిపాను మొదటిసంవత్సరం.

* * * *

ఇక రెండోసంవత్సరము నేను మళ్లీ అక్కడ వుండుట తప్పలేదు. నేను యిక అందరితో మాట్లాడటము తగ్గించాను. అవసరమైతేతప్ప నేను మా మేనమామ మాట్లాడుకునేవారము కాము. ఈ సంవత్సరము మా అమ్మమ్మ ప్రముఖపాత్ర వహించినది నేను యెక్కడకు వెళ్లితే అక్కడకు వచ్చేది. నేను యెవరితోనైనా మాట్లాడుతుంటే, చాటుగా వినేది. నేను కాలేజీకి వెళ్లితే, మా అత్తయ్యగారింట్లో వున్నానని అనుకొని, యేదో నెపముతో వాళ్లింటికి వెళ్లి తనిఖీచేసి లేనని నిర్ధారణ చేసుకొనేది. ఇంత అనుమానముగల యింట్లో ఒకరిమీద నొకరికి విశ్వాసములేక కాలము గడుపుతున్నాను. మేమంతా పడుకొనిన తర్వాత, మా అమ్మమ్మ నిద్రబోతున్నట్లు నటించి, మధ్య మధ్య కళ్లెత్తి నన్ను కనిపెట్టుతూండేది. ఈ విషయం ఒకరోజున నేను ఎక్కువసేపు చదువుతూ కనిపెట్టాను. మా మేనమామలను మరింత యేడ్పించాలని, ఎప్పుడైనా తీరికయినపుడు, వాళ్లు చూస్తుండగానే, మా అత్తయ్యగారింటికి వెళ్లి మాట్లాడుతూండేవాడిని. వాళ్లు యేదో పనుందని పిలిచినా వచ్చేవాడినికాను. ఇక యేవిధంగా యేడ్పించాలో ఆలోచించుతూండేవాడిని. వాళ్ళ ప్రచారం మరింత యెక్కువైంది. నాకు చదువుమీద ఆసక్తి తగ్గింది. ఈ సమస్యలతో నా బుర్ర నిండినది. చదువుకు నా బుర్రలో స్థానంలేక పోయింది. మా అత్తయ్య మనోవ్యధ మరింతయింది ఆమె ఆహారముకూడ సరిగా తీసుకొనేదికాదు. ఆమెకు యీ సమస్యలతో మనస్సు చెడింది. ఆమె ముఖగంభీరత తగ్గింది అధైర్యము యెక్కువైంది. నాతో మాట్లాడాలంటే గుండెలుండేవికావు. నిద్ర బొత్తుగా పోయేదికాదు. కళ్ళలో రక్తాలు చిమ్ముతుండేవి. కాని యీవిధంగా యింతమంది బాధపడుటకు కారకులెవరు? అని తరచు తర్కించుకొనేవాడిని.

మాయింట్లో అందరి భోజనాలయినపాక దీపము రాదు నా దగ్గఱకు. అప్పుడు పుస్తకములు ముందు వేసుకొని యేవేవో ఆలోచించేవాడిని. ఈ విధంగా గడిపాను నా రెండవసంవత్సరము కాలేజీలో.

పరీక్షలైనవి. కాసు వస్తుందని ఆశించారు మా వూరిపెద్దలు పాపం! లోవనికి తెలుసు నా మనోవ్యధ. నా మూలా మరోవ్యక్తిని (అత్తయ్యను) దుఃఖాంబుధిలో ముంచాను. తీరని బాధను కల్పించాను మా మేనమాల బుద్ధి తెలుసుకోకముందు జేరి. గృహచ్ఛిద్రాలు తెలుసుకోనవసరములేదు లోకానికి. ఫలితాలువచ్చినవి. తెలుగులోనా|తం ప్యాసయ్యాను. అందరూ నా ఫలితాన్ని చూచి ముక్కుమీద వ్రేలువేసుకొన్నారు. తప్పానని లోకమంతా గోలచేసింది. ఇందులో ఎవరిది తప్పు?

★


**రు 1000 బహుమానం**

**లెప్రర్ క్యూర్**

(రిజిష్టర్డు)

కుష్టు, బొల్లి, సుఖరోగాదులకు గ్యారంటీ చికిత్స.

అన్ని భాషలలోను కేటలాగు ఉచితం.

**లక్ష్మి అండ్ కో**

(రిజిష్టర్డు)

H. O. వాల్తేరు. ఆర్. యస్.

బ్రాంచీలు:

2/135 బ్రాడ్వే. మదరాసు.

గాంధినగర్, విజయవాడ.

కటక్, సికింద్రాబాదు,

రాజమండ్రీ etc.



**చేతిపనుల వర్తకరహస్య బోధిని**

50 రూపాయలనుంచి 500 రూపాయల వరకు నెలకు సంపాదించవచ్చును. ఇందు పళ్ళ దినుసులు. సెంట్లు. అత్తరు. హెరాయిల్స్. పిప్పరమెంటు. వార్నిష్, ఖర్జములు, పన్నీరు. షర్బత్తు ఊదువత్తులు. కర్పూరం, సిరా దినుసులు, గిల్టుయిచ్చే విధము, ఫోటో ఎత్తువిధము, బాణసంచా, మందులు. సులభముగా తయారుచేయు పద్ధతులతో 100 పేజీలు గల పెద్దపుస్తకము. వెల. రు 1-8-0, పోస్టు ఖర్చు 6 అణాలు. మహారాజ పుస్తకశాల, 2, అరుణాచలమొదలి వీధి, మద్రాస్.



**దాంపత్య రహస్యము**

తెలుగు భాష

ఇది ప్రాచీన అసలు కొక్కోక గ్రంథము. (ఫోటోలతో) 254 పుటలు పుస్తకం వెల రు. 2-0-0పోస్టుఖర్చులు ప్రత్యేకం, చంద్రభాను&కో, 27 బీటు(AP) జి. టి. మద్రాసు.



**గనోక్యూర్**

అన్నిసెగలకు గంటలలోగుణము

ఈశ్వర ఫార్మశీ, రాజమండ్రి.